యూనిట్ 3

# 10. మా ఆటలు

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



- ★ చిత్రంలో ఏమేమి ఉన్నాయి? ఏమి చేస్తున్నాయి?
- ★ చిత్రంలో జంతువుల ఏమేమి ఆటలు ఆడుతున్నాయి?
- ★ మీరు ఇవే ఆటలు ఆడతారా? ఇంకా ఏవేవి ఆడతారు?

**పిల్లలకు సూచనలు :**

- ★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.
- ★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.
- ★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



3rd Telugu FL initial pages fina81 81 28-08-2012 13:33:03

భలె భలె భలె భలె బాలలమండి
భలేగ ఆటలు ఆడెదమండి






చెట్లు చేమలు ఎక్కేస్తాం
కోతికొమ్మచ్చులు ఆడేస్తాం
చెమ్మా చెక్కా, చిర్రాగోనె
చెడుగుడు ఆటలు ఆడేస్తాం!

బొంగరాలు భలే తిప్పేస్తాం
బొమ్మరిళ్ళనే కట్టేస్తాం
పరుగుపందెం, పచ్చీసాట
పతంగులను మేం ఎగరేస్తాం!

బంతీ బ్యాటూ పట్టేస్తాం
సిక్సర్లు, ఫోర్లు కొట్టేస్తాం
రాజు – రాణి, దొంగ – పోలీస్,
దాగుడుమూతలు ఆడేస్తాం!

© SCERT
Not to be republished





అష్టాచెమ్మా ఆడేస్తాం
బస్సు, రైలు నడిపేస్తాం
కళ్ళగంతలు, కప్పగంతులు
ఒప్పులకుప్ప ఆడేస్తాం!

దూకుళ్లాటలో దూకేస్తాం
కుంటుళ్ళాటలో ముందొస్తాం
దస్తీలాట, కుస్తీలాట
దిగుడుపుల్ల ఆడేస్తాం!








3rd Telugu FL initial pages fina82 82 28-08-2012 13:33:03



గోళీలతో గురిపెట్టేస్తాం
బొమ్మా బొరుసు వేసేస్తాం
తాకుళ్ళాట, తొక్కుడుబిళ్ళ
ముక్కుగిల్లుడు ఆడేస్తాం!




ఊడల ఊయల లూగేస్తాం
ఊహల్లో మేం విహరిస్తాం
గవ్వలాటలు, గుజ్జెనగూళ్ళు
వామనగుంటలు ఆడేస్తాం!

కత్తిపడవలు చేసేస్తాం
వాగులు వంకలు విహరిస్తాం
వేలిముద్రలతో చిత్రాలూ
మట్టితో బొమ్మలు చేసేస్తాం!



సమతా మమతలు పంచేస్తాం
సమభావంతో మెలిగేస్తాం
నేస్తాలతో మేం సర్దుకుపోతూ
చెలిమిని చక్కగ చేసేస్తాం!

అభినందిస్తే ఆనందిస్తాం
ప్రేమను పంచితే స్వాగతిస్తాం
స్వేచ్ఛను మాకు మీరిస్తే
చంద్రమండలమే చుట్టొస్తాం!



© SCERT
not to be republished



3rd Telugu FL initial pages fina83 83 28-08-2012 13:33:03

## ఇవి చేయండి

### I వినండి - ఆలోచించి చెప్పండి



అ) చిత్రం చూడండి. ఎవరు ఏం చేస్తున్నారో చెప్పండి ?

ఆ) గేయాన్ని రాగంతో పాడండి, అభినయించండి.

ఇ) ఈ గేయం దేన్ని గురించి ఉంది? ఈ గేయం పాడితే మీకెలా అనిపించింది?

ఇ) మీకు ఇష్టమైన ఆటలు ఏవి? అవి ఎలా ఆడతారో చెప్పండి.

ఈ) ఈ గేయంలో ఏ ఏ ఆటలు ఆడేస్తామని పిల్లలు చెబుతున్నారు?


### II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి.



అ) గేయం చదవండి. "ఎక్కేస్తాం, ఆడేస్తాం" వంటి పదాలు ఇంకా ఏమేమి ఉన్నాయో చదవండి. రాయండి.


........................... ........................... ...........................

........................... ........................... ...........................



........................... ........................... ...........................

........................... ........................... ...........................



ఆ) గేయం చదివి కింది వాక్యాలను సరిచేసి రాయండి.




కత్తిపడవలు విహరిస్తాం ..........................................

వాగులు వంకలు చేసేస్తాం ..........................................

వేలిముద్రలతో చేసేస్తాం ..........................................

మట్టితో బొమ్మలు చిత్రాలూ ..........................................



ఇ) గేయం చదవండి. కింది పదాలను జతపరచి వాక్యాలుగా రాయండి.


| | | |
|---|---|---|
| 1. | గోళీలతో | ఎగరేస్తాం |
| 2. | చెట్లు చేమలు | పట్టేస్తాం |
| 3. | కత్తిపడవలు | గురిపెట్టేస్తాం |
| 4. | చంద్రమండలమే | ఎక్కేస్తాం |
| 5. | బ్యాటు బంతి | చేసేస్తాం |
| 6. | పతంగులను మేం | చుట్టొస్తాం |

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina84 84 28-08-2012 13:33:03

ఉదా : గోళీలతో గురిపెట్టేస్తాం



.........................................



.........................................

.........................................



.........................................

.........................................

## III ఆలోచించి రాయండి



అ) గేయసారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

ఆ) మీకు ఆటలంటే ఇష్టం కదా! మీకు ఇష్టమైన ఒక ఆటను ఎలా ఆడతారో రాయండి.

ఇ) "నేస్తాలతో మేం సర్దుకుపోతూ చెలిమిని చక్కగా చేసేస్తాం" అని ఉంది కదా? దీనివల్ల మీరేం నేర్చుకున్నారు?

ఈ) ఈ గేయంలో మీకు బాగా నచ్చిన వాక్యాలు ఏవి? ఎందుకో రాయండి.

## IV పదజాలం



అ) కింది గళ్ళలోని అక్షరాలలో ఆటల పేర్లు దాగున్నాయి. వాటిని వేరుచేసి కింది గీతల మీద రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆ | అ | గో | దా | క | కో |
| ష్టా | క్రి | ట | మూ | తి | గు |
| కె | లీ | మ్మా | త | బ | కొ |
| చె | ట్ | ద | మ్మ | గ | డ్డీ |
| కు | స్తీ | లా | గం | ళ్ళ | చ్చి |
| ళ్ళు | జ్జె | గూ | లు | డు | న |



ఇద్దరు ఆడే ఆటలు

1..............................

2..............................

3 ..............................

4..............................

జట్లలో ఆడే ఆటలు

1..............................

2..............................

3..............................

4..............................

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

3rd Telugu FL initial pages fina85 85 28-08-2012 13:33:03

**ఆ) కింది పదాలను చదవండి వాటితో అర్థవంతమైన వాక్యాలను రాయండి.**

తెచ్చేస్తాం, వచ్చేస్తాం, చదివేస్తాం, పాడేస్తాం, లేచేస్తాం, మురిపిస్తాం

ఉదా : పొద్దున మేము లేచేస్తాం.

వేళకు బడికి వచ్చేస్తాం.

............................

............................

............................

............................

............................



**ఇ) అంత్యాక్షరి**

| | | | |
|---|---|---|---|
| ప | ల | క | |
| | | ల | త |
| | | | నూ |
| | | | జ |

- పిల్లలందరూ రెండు జట్లుగా ఏర్పడాలి.
- ప్రతి జట్టులోనుంచి మొదటి పిల్లవాడు ఒక పదాన్ని నల్లబల్లమీద రాయాలి.
- మొదటి పదంలోని చివరి అక్షరంతో రెండో విద్యార్థి మరొక పదాన్ని రాయాలి.
- ఇలా గ్రూపులోని అందరు పిల్లలూ అంత్యాక్షరి ఆధారంగా పదాలను రాయాలి.
- ముందుగా తప్పులు లేకుండా సరిగా పది పదాలను రాయడం పూర్తిచేసిన జట్టు గెలిచినట్టు.

**(ఈ) గేయంలో ఒత్తున్న పదాలను వెతికి రాయండి .**

ఉదా ॥ ఎక్కేస్తాం ---------- ----------

---------- ---------- ----------

## V సృజనాత్మకత



**అ) ఆడుకొనే వస్తువుల బొమ్మలు గీయండి. వాటిని గురించి రాయండి.**

**ఆ) కాగితాలతో బొమ్మలు చేయండి. వాటిని గురించి రాయండి.**



**ఈ) వేలిముద్రలతో బొమ్మలు వేయండి. వాటితో కథ రాయండి.**

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina86 86 28-08-2012 13:33:03

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు





**అ) వేలిముద్రలతో బొమ్మలు వేసి ఆల్బం తయారుచేయండి.**

**ఆ) మీ స్నేహితులు ఆటల పోటీలో గెలిస్తే వాళ్ళను ఎలా అభినందిస్తారు? ఓడిపోతే ఏం చెబుతారు?**

## VII భాషను గురించి తెలుసుకుందాం



**అ) కింది పేరాను చదవండి.**

రాజు, రఫీ, మోషె, శ్రావణి, రాధిక, సుల్తానా, హైదరాబాదులో జరిగే బాలల మేళాకు వచ్చారు . వీరు కరీంనగర్, గుంటూరు, బాసర, కాకినాడ, అనంతపురం ఇలా రకరకాల ప్రాంతాలనుంచి వచ్చారు. అందరూ వాళ్ళవాళ్ళ ఊళ్ళనుంచి వచ్చేటప్పుడు రకరకాల పండ్లు తెచ్చారు. ఒకరేమో అరటి, ఆపిల్, మరొకరు బత్తాయి, సపోటా అలా ఒక్కొక్కరు ఒక్కొక్క రకం పండు తెచ్చారు. అందరూ కలసి ఆ పండ్లను తిన్నారు. వాళ్ళందరూ మంచి స్నేహితులయ్యారు.

పై పేరాలో గీత గీసిన పదాలను గుర్తించండి. వాటిలో వ్యక్తుల పేర్లు, ఊళ్ళ పేర్లు, పండ్ల పేర్లు ఉన్నాయి కదా! ఇలా పేర్లను తెలిపే వాటిని **"నామవాచకాలు"** అంటారు.



మీరిప్పుడు మీ తరగతిలోని స్నేహితుల పేర్లు, మీకు తెలిసిన ఊళ్ల పేర్లు రాయండి.

| స్నేహితుల పేర్లు | ఊళ్ళ పేర్లు |
| --- | --- |
| ........................... | .............................. |
| ........................... | .............................. |
| ........................... | .............................. |





### నేనివి చేయగలనా?



| | | |
| --- | --- | --- |
| 1. | గేయాన్ని రాగంతో పాడగలను. | ఔను / కాదు |
| 2. | గేయాన్ని ధారాళంగా చదవగలను. సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | ఇష్టమైన ఆటలను గురించి రాయగలను. | ఔను / కాదు |
| 4. | కాగితాలతో బొమ్మలు చేయగలను. వేలిముద్రలతో బొమ్మలను గీయగలను. | ఔను / కాదు |

**శరీరానికి వ్యాయామం ఎలాంటిదో మనసుకు చదువు అలాంటిది.**

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina87 87 28-08-2012 13:33:03

యూనిట్ 3


# వింత లోకం

చదువు - ఆనందించు

అనగా అనగా ఒక రాజు. ఆ రాజుగారి రాజ్యంలో ఒక తోట ఉంది. ఆ తోటకు కాపలాదారు రామయ్య. అతని భార్య కాంతమ్మ. వాళ్ళు తోటలోనే కాపురం ఉండేవాళ్ళు.

ఒకరోజు ఉదయం రామయ్య తోటలో తిరుగుతున్నాడు. ఒక వైపున చెట్లు విరిగి ఉండటం గమనించాడు. రాజుగారికి ఇది తెలిస్తే శిక్ష తప్పదేమోనని భయపడ్డాడు. తోటంతా తిరిగాడు. కంచె అంతా బాగానే ఉంది. మరి జంతువులు లోపలికి ఎలా వచ్చాయో? రామయ్యకు అర్థం కాలేదు.

ఆ రోజునుండి ప్రతి రాత్రీ రామయ్య మాటువేసి కాపలా కాశాడు. పున్నమి రాత్రి వచ్చింది. వెన్నెల పిండి ఆరబోసినట్లు ఉంది. రామయ్య జాగ్రత్తగా చూస్తున్నాడు. ఇంతలో ఒక అద్భుతం జరిగింది. ఆకాశంనుంచి ఒక కాంతి నెమ్మదిగా తోటలోకి దిగింది. అది ఒక అందమైన రెక్కల ఏనుగు కనిపించింది అది మిలమిలా మెరుస్తున్నది. రామయ్య ఆశ్చర్యానికి అంతు లేదు.



ఆ ఏనుగు తోటంతా తిరిగింది. తనకు ఇష్టమైన చెట్ల కొమ్మలను పట్టి విరిచింది. ఆకులన్నీ మేసింది. రామయ్య ఏనుగును నెమ్మదిగా వెంటాడాడు. ఉదయం కావస్తోంది. ఏనుగు ఒక్కసారిగా ఘీంకరించింది. వెంటనే పైకి ఎగిరింది.

రామయ్య గబుక్కున దాని తోక పట్టుకున్నాడు. ఆకాశంలోకి ఎగిరిపోయాడు. ఏనుగుతోపాటు ఓ వింతలోకానికి చేరాడు. అక్కడ ఎటు చూసినా రత్నరాశులే. భవనాలన్నీ బంగారుమయం. జంతువులు ఆకాశంలో ఎగురుతున్నాయి. పక్షులు మాట్లాడుతున్నాయి. చేపలు నేలమీద తిరుగాడుతున్నాయి. పాములు తోకల మీద లేచి పడగలు విప్పి నాట్యం చేస్తున్నాయి. చెట్లు నడుస్తున్నాయి. గుట్టలు, కొండలు గాలిలో తేలుతున్నాయి. రామయ్యకు ఆకలయింది. ఏది తలుచుకుంటే అది ప్రత్యక్షమవుతోంది. బూరెలు, గారెలు, లడ్లు, పరమాన్నం వంటివి కోరుకున్నాడు. కోరుకున్నది కోరిందే తడవుగా దగ్గరకు వచ్చింది. వాటిని తనివి తీరా తిన్నాడు. బోలెడు బంగారం కావాలనుకున్నాడు. ఆశ్చర్యంగా వెంటనే బోలెడు బంగారం అతని దగ్గరికి వచ్చేసింది. రత్నరాశులు కావాలని కోరాడు. అవి కూడా వెంటనే వచ్చేశాయి. తనకు కావలసినవన్నీ మూటకట్టుకున్నాడు. మళ్ళీ నెల రోజులకు పున్నమి రోజు వచ్చింది. ఏనుగు తోక పట్టుకొని రామయ్య భూలోకం చేరాడు.

తాను చూసిన వింతలన్నీ రామయ్య ఊరంతా చెప్పాడు. వింత వస్తువులన్నీ చూపాడు. కొంతమంది ఇతని మాటలు నమ్మలేదు. వారందరినీ వింతలోకం తీసుకుపోతానన్నాడు. పున్నమిరోజు రాత్రి వారందరినీ తోటకు రమ్మన్నాడు.

పున్నమిరోజు రానే వచ్చింది. అందరూ చూస్తుండగా రెక్కల ఏనుగు తోటలో దిగింది. తనకు కావలసిన మేత మేసింది. ఉదయం కాబోతుండగా ఘీంకరించి పైకి ఎగిరింది. రామయ్య దాని తోక పట్టుకున్నాడు. అతని కాలిని కాంతమ్మ, ఆమె కాలిని మరొకరు ... ఇలా ఒకరి కాలు పట్టుకొని మరొకరు వేలాడుతూ అందరూ ఆకాశంలో ప్రయాణించారు.

చివరిలో శాంతమ్మ వేలాడుతున్నది. ఆమెకు ఒక సందేహం వచ్చింది. ఓపిక పట్టలేకపోయింది. "వింత లోకంలో గుమ్మడికాయలు ఎంత పెద్దగా ఉంటాయి ?" అని తన పైనున్న వ్యక్తిని అడిగింది. అతను తనపైనున్న వారిని అడిగాడు. అలా ఒకరిని ఒకరు అడిగారు. అందరికంటే పైనున్న రామయ్య వరకు చేరింది. రామయ్య ఉత్సాహాన్ని ఆపుకోలేకపోయాడు. గుమ్మడికాయలు ఇంత పెద్దగా ఉంటాయని చూపుతూ రెండు చేతులను పక్కలకు చాచాడు. తర్వాత ఏమైందో కథను ఊహించండి.